# నిర్గమ కాండము 19వ అధ్యాయము

## సీనాయి అరణ్యము

1 ఇశ్రాయేలీయులు ఐగుప్తుదేశమునుండి బయలుదేరిన మూడవ నెలలో, వారు బయలుదేరిననాడే మూడవ నెల ఆరంభదినమందే,
వారు సీనాయి అరణ్యమునకు వచ్చిరి. 2 వారు రెఫీదీమునుండి బయలుదేరి సీనాయి అరణ్యమునకు వచ్చి అరణ్యమందు దిగిరి. అక్కడ
ఆ పర్వతము ఎదుట ఇశ్రాయేలీయులు విడసిరి. 3 మోషే దేవుని యొద్దకు ఎక్కి పోవగా యెహోవా ఆ పర్వతము నుండి అతని పిలిచి
– నీవు యాకోబు కుటుంబీకులతో ముచ్చటించి ఇశ్రాయేలీయులకు తెలుపవలసిన దేమనగా 4 – నేను ఐగుప్తీయులకు ఏమి చేసితినో,
మిమ్మును గద్ద రెక్కలమీద మోసి నా యొద్దకు మిమ్ము నెట్లు చేర్చుకొంటినో మీరు చూచితిరి. 5 కాగా మీరు నా మాట శ్రద్ధగా విని నా
నిబంధన ననుసరించి నడిచిన యెడల మీరు సమస్తదేశ జనులలో నాకు స్వకీయ సంపాద్యమగుదురు. 6 సమస్తభూమియు నాదేగదా.
మీరు నాకు యాజకరూపకమైన రాజ్యముగాను పరిశుద్ధమైన జనముగాను ఉందురని చెప్పుము; నీవు ఇశ్రాయేలీయులతో పలుకవలసిన
మాటలు ఇవే అని చెప్పగా 7 మోషే వచ్చి ప్రజల పెద్దలను పిలిపించి యెహోవా తన కాజ్ఞాపించిన ఆ మాటలన్నియు వారియెదుట
తెలియపరచెను. 8 అందుకు ప్రజలందరు – యెహోవా చెప్పినదంతయు చేసెద మని యేకముగా ఉత్తరమిచ్చిరి. అప్పుడు మోషే తిరిగి
వెళ్లి ప్రజల మాటలను యెహోవాకు తెలియచేసెను.

**Exodus 19;*****The people come to Sinai, God's message to them, and their answer.*** 19:1 In the third month, when the children of Israel were gone forth out of the land of Egypt, the same day came they *into* the wilderness of Sinai. 19:2 For they were departed from Rephidim, and were come *to* the desert of Sinai, and had pitched in the wilderness; and there Israel camped before the mount. 19:3 And Moses went up unto God, and the LORD called unto him out of the mountain, saying, Thus shalt thou say to the house of Jacob, and tell the children of Israel; 19:4 Ye have seen what I did unto the Egyptians, and *how* I bare you on eagles' wings, and brought you unto myself. 19:5 Now therefore, if ye will obey my voice indeed, and keep my covenant, then ye shall be a peculiar treasure unto me above all people: for all the earth *is* mine: 19:6 And ye shall be unto me a kingdom of priests, and an holy nation. These *are* the words which thou shalt speak unto the children of Israel. 19:7 And Moses came and called for the elders of the people, and laid before their faces all these words which the LORD commanded him. 19:8 And all the people answered together, and said, All that the LORD hath spoken we will do. And Moses returned the words of the people unto the LORD.

## యెహోవా సీనాయి పర్వతము మీదికి

9 యెహోవా మోషేతో – ఇదిగో నేను నీతో మాటలాడు నప్పుడు ప్రజలు విని నిరంతరము నీయందు నమ్మకముంచునట్లు నేను
కారుమబ్బులలో నీయొద్దకు వచ్చెదనని చెప్పెను. మోషే ప్రజల మాటలను యెహోవాతో చెప్పగా 10 యెహోవా మోషేతో – నీవు ప్రజల
యొద్దకు వెళ్లి నేడును రేపును వారిని పరిశుద్ధపరపుము; వారు తమ బట్టలు ఉదుకుకొని 11 మూడవనాటికి సిద్ధముగా నుండ వలెను;
మూడవనాడు యెహోవా ప్రజలందరి కన్నుల ఎదుట సీనాయి పర్వతము మీదికి దిగివచ్చును. 12 నీవు చుట్టు ప్రజలకు మేరను
ఏర్పరచి – మీరు ఈ పర్వతము ఎక్కవద్దు, దాని అంచును ముట్టవద్దు, భద్రము సుమీ ఈ పర్వతము ముట్టు ప్రతివానికి మరణశిక్ష
తప్పక విధింపబడవలెను. 13 ఎవడును చేతితో దాని ముట్టకూడదు, ముట్టినవాడు రాళ్లతో కొట్టబడవలెను లేక పొడవబడవలెను,
మనుష్యుడుగాని మృగముగాని బ్రదుకకూడదు, బూరధ్వని చేయునప్పుడు వారు పర్వతము దగ్గరకు రావలెననెను. 14 అప్పుడు మోషే
పర్వతము మీదనుండి ప్రజల యొద్దకు దిగివచ్చి ప్రజలను పరిశుద్ధపరపగా వారు తమ బట్టలను ఉదుకుకొనిరి. 1 5 అప్పుడతడు –
మూడవనాటికి సిద్ధముగా నుండుడి; ఏ పురుషుడు స్త్రీని చేరకూడదని చెప్పెను. 16 మూడవనాడు ఉదయమైనప్పుడు ఆ పర్వతము
మీద ఉరుములు మెరుపులు సాంద్రమేఘము బూరయొక్క మహాధ్వనియు కలుగగా పాళెములోని ప్రజలందరు వణకిరి. 17 దేవునిని
ఎదుర్కొనుటకు మోషే పాళెములో నుండి ప్రజలను అవతలకు రప్పింపగా వారు పర్వతము దిగువను నిలిచిరి. 18 యెహోవా అగ్నితో
సీనాయి పర్వతముమీదికి దిగి వచ్చినందున అదంతయు దూమమయమై యుండెను. దాని ధూమము కొలిమి ధూమమువలె లేచెను,
పర్వతమంతయు మిక్కిలి కంపించెను. 19 ఆ బూరధ్వని అంతకంతకు బిగ్గరగా మ్రోగెను. మోషే మాటలాడు చుండగా దేవుడు
కంఠస్వరముచేత అతనికి ఉత్తరమిచ్చు చుండెను. 20 యెహోవా సీనాయి పర్వతముమీదికి, అనగా ఆ పర్వత శిఖరము మీదికి దిగి
వచ్చెను. యెహోవా పర్వత శిఖరము మీదికి రమ్మని మోషే ను పిలువగా మోషే ఎక్కిపోయెను 21 అప్పుడు యెహోవా – ప్రజలు
చూచుటకు యెహోవా యొద్దకు హద్దుమీరి వచ్చి వారిలో అనేకులు నశింపకుండునట్లు నీవు దిగిపోయి వారికి ఖండితముగా
ఆజ్ఞాపించుము. 22 మరియు యెహోవా వారిమీద పడకుండునట్లు యెహోవా యొద్దకు చేరు యాజకులు తమ్ముతామే పరిశుద్ధపరపు
కొన వలెనని మోషేతో చెప్పగా 23 మోషే యెహోవాతో – ప్రజలు సీనాయి పర్వతం ఎక్కలేరు. నీవు – పర్వతమునకు మేరలను ఏర్పరచి

దాని పరిశుద్ధపరపవలెనని మాకు ఖండితముగా ఆజ్ఞాపించితివనెను. 24 అందుకు యెహోవా – నీవు దిగి వెళ్లుము, నీవును నీతో
అహరోనును ఎక్కి రావలెను. అయితే యెహోవా వారి మీద పడకుండునట్లు యాజకులును ప్రజలును ఆయన యొద్దకు వచ్చుటకు
మేరను మీరకూడదు; ఆయన వారిమీద పడునేమో అని అతనితో చెప్పగా 25 మోషే ప్రజల యొద్దకు వెళ్లి ఆ మాట వారితో చెప్పెను.

***The people directed to prepare to hear the law. The presence of God on Sinai.*** 19:9 And the LORD said unto Moses, Lo, I come unto thee in a thick cloud, that the people may hear when I speak with thee, and believe thee for ever. And Moses told the words of the people unto the LORD. 19:10 And the LORD said unto Moses, Go unto the people, and sanctify them to day and to morrow, and let them wash their clothes, 19:11 And be ready against the third day: for the third day the LORD will come down in the sight of all the people upon mount Sinai. 19:12 And thou shalt set bounds unto the people round about, saying, Take heed to yourselves, *that ye* go *not* up into the mount, or touch the border of it: whosoever toucheth the mount shall be surely put to death: 19:13 There shall not an hand touch it, but he shall surely be stoned, or shot through; whether *it be* beast or man, it shall not live: when the trumpet soundeth long, they shall come up to the mount. 19:14 And Moses went down from the mount unto the people, and sanctified the people; and they washed their clothes. 19:15 And he said unto the people, Be ready against the third day: come not at *your* wives. 19:16 And it came to pass on the third day in the morning, that there were thunders and lightnings, and a thick cloud upon the mount, and the voice of the trumpet exceeding loud; so that all the people that *was* in the camp trembled. 19:17 And Moses brought forth the people out of the camp to meet with God; and they stood at the nether part of the mount. 19:18 And mount Sinai was altogether on a smoke, because the LORD descended upon it in fire: and the smoke thereof ascended as the smoke of a furnace, and the whole mount quaked greatly. 19:19 And when the voice of the trumpet sounded long, and waxed louder and louder, Moses spake, and God answered him by a voice. 19:20 And the LORD came down upon mount Sinai, on the top of the mount: and the LORD called Moses *up* to the top of the mount; and Moses went up. 19:21 And the LORD said unto Moses, Go down, charge the people, lest they break through unto the LORD to gaze, and many of them perish. 19:22 And let the priests also, which come near to the LORD, sanctify themselves, lest the LORD break forth upon them. 19:23 And Moses said unto the LORD, The people cannot come up to mount Sinai: for thou chargedst us, saying, Set bounds about the mount, and sanctify it. 19:24 And the LORD said unto him, Away, get thee down, and thou shalt come up, thou, and Aaron with thee: but let not the priests and the people break through to come up unto the LORD, lest he break forth upon them. 19:25 So Moses went down unto the people, and spake unto them.